## రబీ ధాన్యం సేకరణకు 129 కేంద్రాలు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాజేశ్వరి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** రబీ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రబీ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం సేకరణకై సంబంధిత అధికారులతో కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. రబీ 2025–26 వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని 129 వరి ధాన్యం సేకరణ కేంద్రాల ు సంబంధిత అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల కల్పనకై చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ప్రతి వరి ధాన్యం సేకరణ కేంద్రాల్లో తూనికల సామాగ్రి, టార్పాలి న్లు, సంచులతో పాటుగా తేమ యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలిం చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త




## ఘనంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

### భారీగా తరలి వచ్చిన భక్త జనం

2

---

కొత్త పాలకవర్గాలకు వేసవిలో సవాళ్లు విసరనున్న తాగునీటి సమస్య

# ఈసురోమని..

# శివారులు ఉంటే..

భగీరథపైనే పట్టణాలు ఆధారం

మున్సిపాలిటీల్లో తాగునీటి ఇక్కట్లు



- తాండూరులో మంచినీటి సమస్య జఠిలం
- 60 ఏళ్ల క్రితం రూపొందించిన కాగ్నా నదీ మంచినీటి పథకానికి మంగళం
- మరమ్మతులకు రూ.35 కోట్ల అంచనా వ్యయం- పునరుద్ధరణకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రయత్నాలు- ఏడాది పాటు పనులు చేపడితేగానీ పూర్తి చేయడం సాధ్యం కాదంటున్న ఇంజనీర్లు- మిషన్ భగీరథ నుంచి 50 శాతం కంటే తక్కువగా నీటి సరఫరా - జనాభాకు సరిపడా విస్తరించని రిజర్వాయర్లు, పైపులైన్లు - కొడంగల్‌లోనూ కొంత భాగానికే నీళ్లు
- తరచూ ధ్వంసం అవుతున్న పైపులు

- వికారాబాద్ శివారు కాలనీలకూ నీటి ఇబ్బందులు
- శివసాగర్ జలాశయం నుంచి మూడేళ్లుగా నిలిపివేసిన నీటి సరఫరా - పరిగిలోనూ కానరాని భగీరథకు ప్రత్యామ్నాయం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మున్సిపాలిటీల్లో పలు సమస్యలు తిష్టవేశాయి. మంచినీటి సరఫరా, అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు తదితర సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేకించి పట్టణాల శివారు ప్రాంతాల రూపురేఖలు మార్చాల్సి ఉన్నది. ఆయా కాలనీలకు సరిపడా నిధులు కేటాయింపు పట్ల పాలకవర్గాలు విఫలమైనాయి. కొత్తగా కొలువుదీరిన పాలకవర్గాలు ఈసారి శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అసరమైన అంచనాలు తయారు చేసిన నిధులు కేటాయించాల్సిన అవసరం ఉన్నది.

**కౌన్సిల్ సమావేశాల్లో ప్రధాన అజెండా అవ్వాలి**

కొత్త పాలకవర్గాలు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలి. జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్లే ఉన్నందున నిధులు తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదని అంటున్నారు.





తాండూరులో ధ్వంసమైన కాగ్నా పథకం మోటార్లు..పైపు లైన్లు

**నిధులు లేక పడకేసిన కాగ్నా నదీ పథకం**

జిల్లాలో వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ నాలుగు పట్టణాల్లో పలుచోట్ల సమస్యలు నెలకొన్నాయి. తాండూరులో మాత్రం మంచినీటి సమస్య జఠిలంగా మారుబోతోంది. 60 ఏళ్ల క్రితం రూపొందించిన కాగ్నా నదీ మంచినీటి పథకానికి ఆరేళ్ల క్రితం మంగళం పాడారు. పట్టణానికి 3 కిలోమీటర్ల దూరాన ప్రవహిస్తున్న కాగ్నా నదీ జలాలు లోయర్ కృష్ణా బేసిన్‌లో చేరుతాయి. మున్సిపాలిటీ ఆవిర్భావం తర్వాత పురపాలకులు దూర దృష్టితో కాగ్నా పథకానికి అంకురార్పణ చేశారు. కానీ క్రమంగా ఆ పథకానికి సరిపడా నిధులు కేటాయించనందున నిరుపయోగంగా మార్చారు. మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టిన తర్వాత పాలకవర్గాలు కాగ్నా పథకాన్ని పూర్తిగా విస్మరించాయి. ప్రస్తుతం భారీ మోటార్లు, పైపు లైన్లు ధ్వంసమైనాయి. వీటి మరమ్మతు చేపట్టాలంటే కనీసం 35 కోట్ల రూపాయలు అవసరమని అంటున్నారు. ఇటీవల ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కాగ్నా మంచినీటి పథకం పునరుద్ధరణకు డీపీఆర్ తయారు చేయించినట్లు సమాచారం. యేడాది పాటు పనులు చేపడితేగానీ పూర్తి చేయడం సాధ్యం కాదని ఇంజనీర్లు చెబుతున్నారు. ఎనిమిదేండ్ల మిగతా 2లో

---



## బడుగులపై కొరడా

### శ్రీవారి ఆలయ పునర్నిర్మాణం కోసం ఇళ్లు ఖాళీ చేయాలని ఒత్తిడి

### కరెంటు కట్ చేస్తామంటూ బెదిరింపులు

### పరిహారంగా ప్లాట్లు ఇస్తేనే కదులుతామంటున్న స్థానికులు

**కొడంగల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పేదల పెన్నిధిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా ఆలయం చుట్టూ ఉన్న నివాసాలను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. ప్రస్తుతం ఆలయం చుట్టూ ఉన్న స్థలం సరిపోక పోవడంతో మరికొంత వెడల్పు చేసేందుకు సుమారు 96 మంది నివాస గృహాలను ఖాళీ చేయిస్తున్నారు. ఇళ్ళు ఖాళీ చేయిస్తున్న వారికి ఇంటి నష్టపరిహారంతో పాటు ఇళ్ళు నిర్మించుకునేందుకు స్దలం ఇస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పారు. కొన్ని నెలల క్రితం ఇళ్ళు కోల్పోయే బాధితులకు నష్ట పరిహారం చెక్కులు అందించారు. ఇప్పటికే 90 శాతం మంది లబ్ధిదారులకు నష్టపరిహారం అందగా మరి కొంత మందికి చెల్లించాల్సి ఉంది. మిగి తా వారు తమకు నష్ట పరిహారం సరిపోవడం లేదని ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు తీసుకోవడం లేదు. తమకు అదనంగా మరింత నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్లాట్లు ఇవ్వకుండానే ఖాళీ చేయిస్తున్నారు మిగతా 2లో

---

## ఘనాపాటిలు గుణపాఠాలు

# నేర్చుకుంటారా?

- షాద్‌నగర్‌లో చర్చనీయాంసమవుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన వైనం
- ఈసారైనా భారీ ఆధిపత్యాన్ని కాంగ్రెస్ చాటుతుందా..?
- పీఠం దక్కకపోయినా తగ్గేదేలే అంటున్న మాజీ ఎమ్మెల్యే అంజన్న
- బిఆర్ఎస్‌లో కలిసి కదిలేదెవరెవరు?



ఎమ్మెల్యే శంకర్



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** హంగులు.. ఆర్భాటాలు.. ప్రచారాలు.. ప్రలోభాల మధ్యన ఎట్టకేలకు మున్సిపాలిటీ ఎన్నికలు ముగిశాయి.. ఇక అటు అధికార పార్టీకి, ఇటు ప్రధాన ప్రతిపక్ష పార్టీకి మరో సవాలుగా ఎంపిటిసి ఎన్నికలు ముందుకు రానున్నాయి.. అటు కాంగ్రెస్ లోనూ, ఇటు బిఆర్ఎస్‌లోను నెలకొన్న బాలారిష్టాలను దాటి జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ఎవరు సత్తా చాటుతారు..? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. అటు సర్పంచ్ ఎన్నికల్లోను, ఇటు మునిసిపాలిటీ ఎన్నికల్లోను నువ్వా నేనా? అన్న రీతిలో పోటీపడ్డ కాంగ్రెస్ బీఆర్ఎస్ మరోసారి ఉత్సాహంగా కదనరంగంలోకి దిగుతున్నాయి.. కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రధాన రాజకీయ ప్రత్యర్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ల మధ్య నువ్వా నేనా అన్న పోటీ ప్రస్తుతం నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాకపోయినప్పటికీ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నందుకు ఆ పార్టీకి సంతోషంగా ఉంది. అదే విధంగా అధికారం చేతిలో లేకున్నా అధికార పార్టీని ఊపిరి తెలపకుండా చేసి దాదాపు ఎక్కువ స్థానాలను దక్కించుకున్న సంతోషంలో బిఆర్ఎస్ పార్టీ ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న బలాలను, బలహీనతలను ఒక్కసారి ఈ సందర్భంగా పరిశీలించినట్లయితే..

**కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..**

కాంగ్రెస్ పార్టీలో కట్టప్పలు ఉన్నారా.. కాంగ్రెస్ బలహీనతకు వాళ్లే కారణం అవుతున్నారా.. అనే సందేహాలు గత రెండు ఎన్నికలను చూస్తే కనిపిస్తుంది.. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు లాంటి ప్రభుత్వ పథకాలు ఓవైపు, అటు పట్టణాలను, ఇటు గ్రామీణ ప్రాంతాలను సమానంగా ఏకధాటిగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రగతి వెలుగులు ఒకవైపు ఉన్నప్పటికీ, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మధు జడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డ, విశాల, కాశీనాథ్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ లాంటి అగ్ర నాయకులతో పార్టీ నిండినప్పటికీ ఎన్నికల ఫలితాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదు.. సర్పంచ్ ఎన్నికల్లో అతి కష్టం మీద కేవలం ఎనిమిది స్థానాలతో ఎక్కువగా కాంగ్రెస్ అధిపత్యాన్ని చాటగలిగింది. ఇక మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే పరిస్థితి.. కేవలం 15 స్థానాలకు కాంగ్రెస్ పరిమితమైంది. 11 స్థానాలతో బీఆర్ఎస్ దరిదాపుల దాకా వచ్చి కాంగ్రెస్‌ను భయపెట్టింది. మూడు నాలుగు చోట్ల కాంగ్రెస్ పార్టీకి చావుతప్పి కన్ను లొట్ట పోయినట్టు అతి తక్కువ మెజారిటీతో గెలిచింది. బీఆర్ఎస్ కరెక్ట్ గా పనిచేసి మరి కొంచెం కష్టపడి ఉంటే ఈరోజు మున్సిపాలిటీ పీఠం ఆ పార్టీ వశం మళ్ళీ అయ్యుండేది. కాంగ్రెస్‌కు ఎందుకు ఈ పరిస్తితి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి దిశగా నిరంతరం కష్టపడుతున్న పరిస్థితుల్లో ఎందుకు మార్పు ఉండడం లేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వర్గం ఎక్కడ బయట తిరిగినట్లు కనిపించలేదు.. ప్రచారంలోనూ పెద్ద హడావిడి లేదు.. అయినా వాళ్లు 11 స్థానాల్లో ఎలా గెలవగలిగారు..? మిగతా స్థానాల్లో గట్టి పోటీ ఎందుకు ఇవ్వగలిగారు.. ఇంతమంది కాంగ్రెస్ లో నేతలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఎందుకు ముందడుగు వేయలేకపోతుంది.. అంటే మిగతా నాయకులది కేవలం ప్రచార ఆర్భాటమా..? ఇందులో ఎవరైనా వెన్నుపోటు పొడుస్తున్నారా.. అన్న అనుమానాలు కలగక మానవు..

**ఎమ్మెల్యే వన్ మ్యాన్ షో..**

సర్పంచ్ ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించగలిగిందంటే అది కేవలం మిగతా 2లో

---



మాట్లాడుతున్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటేనే

## నాయకులుగా నిలబడతాం

### స్థానిక సంస్థల విజయాల స్ఫూర్తితో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టండి

### నూతన సర్పంచ్‌లకు ఎంపి పిలుపు

**కందుకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అందుకే దేశ ప్రజలంతా బిజెపికి జై కొడుతున్నారన్నారు. శుక్రవారం కందుకూరు మండలంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌ని కాదని కందుకూరు మండలంలో బిజెపి అభ్యర్థులను గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడం బిజెపి పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని విశ్వాసాన్ని తెలియజేస్తోం దన్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా వారికి అండగా నిలుస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా చూడాలన్నారు. పార్లమెంట్ సభ్యునిగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు.

---

# చిత్తశుద్ధితో పనిచేయండి

### మున్సిపల్ పాలకవర్గానికి ఎంపి డాక్టర్ మల్లురవి హితవు



కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న ఎంపి మల్లు రవి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఎన్నికల్లో ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు తదితర పాలకవర్గాలు చిత్తశుద్ధితో పనిచేసే ప్రజల మన్ననలు పొందాలనినాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, తదితర కౌన్సిలర్లకు అభినం దనలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానిం చారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత రాణించాలని ఆశీర్వదించారు. ఈరోజు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఎమ్మెల్యే శంకర్ అయ్యాడని తాను ఎంపీ అయ్యానని తనలాంటి వారు ఎందరో కాంగ్రెస్ సైనికులు ప్రజాసేవలో తరిస్తున్నారని డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని మల్లురవి సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపరిచి విజయం చేకూర్చాలని దీనిని వమ్ము చేయకుండా ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు మున్సిపాలిటీ పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌లతోపాటు కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, రాజు నాయక్, దిలీప్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్ తదితరులను శాలువాలతో ఎంపీ మల్లు రవి సన్మానించారు. మున్సిపాలిటీ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా అందజేసినందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఎంపీ మల్లురవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బెల్లయ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---



కడ్తాల్ మండలంలో పట్టుబడ్డ కల్తీపాలు, రసాయనాలు

## వారి పాపాలు ఎంతకాలం?

### జిల్లాలో కలకలం సృష్టిస్తున్న కృతిమ పాల బాగోతం

### ప్రమాదకరమైన పదార్థాలతో తయారీ

### నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో కల్తీ పాల దందా మళ్లీ వెలుగులోకి రావడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో మంచాల, యాచారం మండలాల్లో పాల డైరీ నిర్వాహకులే స్వయంగా కల్తీ పాలు తయారు చేస్తూ పట్టుబడిన ఘటనలు సంచలనం సృష్టించగా, తాజాగా కడ్తాల్ మండలంలో మరో కేసు బయటపడింది. కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామంలో పాల సేకరణ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి కృతిమ పాలు తయారు చేసి పలు డైరీలకు సరఫరా చేస్తున్నట్లు మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు దాడుల్లో గుర్తించారు. షాద్‌నగర్ ప్రాంతం నుంచి కల్తీకి ఉపయోగించే ముడి రసాయనాలు తెప్పించి గ్రామంలోనే క్యాన్లలో కృతిమ పాలు తయారు చేస్తున్నట్లు విచారణలో తేలింది. దాడిలో కల్తీ పాలు, రసాయనాలు, సరఫరాకు వినియోగిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఇదివరకు మంచాల, యాచారం మండలం మేడిపల్లి, మల్కిజ్‌గూడ గ్రామాలలో డైరీ నిర్వాహకులే పాలలో రసాయనాలు కలిపి పరిమాణం పెంచి నగర మార్కెట్‌కు తరలిస్తున్నట్టు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వరుస ఘటనలు జిల్లాలో కల్తీ మాఫియా పాతుకుపోయినట్టు స్పష్టంచేస్తున్నాయి. హైదరాబాద్‌కు సమీప ప్రాంతాలు కావడంతో గ్రామాల్లోనే కృతిమ పాలు తయారు చేసి నగరానికి తరలించడం అక్రమార్కులకు సులభమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పాల వంటి నిత్యావసర మిగతా 2లో

---

### ఆవులను తాళ్లతో కట్టేసి..

## తాగునీళ్లు కూడా ఇవ్వకుండా..



### కబెళాకు తరలించే ప్రయత్నం - అడ్డుకున్న పోలీసులు- నిందితుల అరెస్ట్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** అక్రమంగా పశువులను కబేళాకు తరలిస్తుండగా బిజెపి నాయకుల సమాచారంతో ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో పశువులను కబేళాకు తరలిస్తున్నారన్న సమాచారంతో మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బైపాస్ రహదారి యంనంపేట్ చౌరస్తాలో వాహనాన్ని ఆపివేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘట్‌కేసర్ ఎస్‌ఐలు ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌లు సిబ్బందితో చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దాసరి ఆదినారాయణరావు అనే వ్యక్తి తుని సంతలో పశువులను కొనుగోలు చేసి అశోక్ లేలాండ్ వాహనం (ఎంపీ39డబ్ల్యుఎ-2100)లో ఆరు ఆవులు, 4 మగదూడలను తాళ్లతో బంధించి హైదరాబాద్‌లోని బహుదూర్‌పుర కబేళాకు రావాణా చేస్తున్నట్లు గుర్తించారు. వ్యాన్‌లో పశువులను క్రూరంగా తాళ్లతో కట్టేసి గాలి, తాగే నీరు కూడా లేకుండా డ్రైవర్ శంకరయ్య, కూలీ నూకరాజులు కబేళాకు తరలిస్తున్నారని తెలిపారు. మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మినరల్ వాటర్ తెప్పించి బాటిళ్లతో ఆవులకు నీటి తాగించి మూగజీవాల దాహార్తిని తీర్చారు. వ్యాన్ డ్రైవర్ శంకరయ్య, కూలీ నూకరాజులను అదుపులోకి తీసుకొని వ్యాన్ సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించామని పశువులను జియాగూడలోని గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్‌ఐ ఎ.శేఖర్ తెలిపారు. ఈకేసులో ప్రధాన నిందితుడు ఆదినారాయణరావు, వాహన యాజమాని అప్పలరాజులు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు.

## ఘనంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**మేడ్చల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మేడ్చల్ పట్టణంలోని దాక్షాయిని రామలింగేశ్వర స్వామి రథోత్సవం, జాతర కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత నిర్వహించారు. జాతర ఉత్సవాల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున ఆలయ సమీపం నుండి భక్తి శ్రద్దలతో వందలాది మంది భక్తులు విచ్చేసి బాజా భజంత్రీలతో రథాన్ని ఊరేగింపు జరిపారు. అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం జరిగిన జాతరకు భక్తులు విశేషంగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల ఆరాధ్య దైవమైన స్వామి వారికి అభిషేకం, పల్లకి ఊరేగింపు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ, ప్రధాన కార్యదర్శి వంశీ విజయ్, నాయకులు మల్లికార్జున్ ముదిరాజ్, రాజు, హరిబాబురెడ్డి,ఆలయ ధర్మకర్త రాధాకృష్ణ, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో రామలింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## ఈసురోమని శివారులు ఉంటే..

(మొదటి పేజీ తరువాయి)

క్రితం మిషన్ భగీరథ పథకం ప్రవేశపెట్టినా 50 శాతం కూడా నీటి సరఫరా చేయడం లేదు. ఇంకా జనాభాకు సరిపడా రిజర్వాయర్లు, పైపులైన్లు చేపట్టాల్సి ఉన్నది. చాలా కాలనీలకు పనులు నిర్వహించలేదు.

**రిపేర్ల పేరిట తరచూ సరఫరా బ్రేక్**

తాండూరు జనాభాకు నిత్యం 3 లక్షల మిల్లీలీటర్ల నీటి వినియోగం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. శ్రీశైలం నుంచి పరిగి మీదుగా, వికారాబాద్, తాండూరు పట్టణాలకు భగీరథ జలాలు సరఫరా అవుతున్నాయి. అయితే, జిల్లాలో 976 గ్రామాలకు 50 వేల ఎంఎల్‌డి నీటి సరఫరా చేస్తున్నట్లు లెక్కలు చెబుతు న్నాయి. కొడంగల్ ప్రాంతంలో కొంత భాగానికి నారాయణపేట జిల్లా నుంచి భగీరథ జాలాలు తరలిస్తున్నారు. తరచూ భగీరథ పథకం మరమ్మ తులకు గురి చేస్తుంటారు. రిపేర్ల పేరిట సరఫరా నిలిపివేస్తుంటారు. ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వికారాబాద్‌లో మంచినీటి సమ స్య పెద్దగా లేకున్నా శివారు ప్రాంతాలైన గిరిగే ట్‌పల్లి, చిట్టెంపల్లి, గుడుపల్లి వంటి కాలనీలకు నీటి ఇబ్బందులు ఉన్నాయి. శివారెడ్డిపేట వద్దగల శివసాగర్ జలాశయం నుంచి గత మూ డేళ్లుగా నీటి సరఫరా చేపట్టడం లేదు. భగీరథ సరఫరాకు బ్రేక్ అయినప్పుడు మాత్రమే శివసాగర్ జలాలు అందజేస్తుంటారు. వ్యక్తిగత బోరు బావులు ఉండటం వల్ల ప్రజలకు ఊరటగా మారుతుంది. శివారు కాలనీల్లో వ్యక్తిగత బోరు బావులు లేని కుటుంబాలు చాలా ఉన్నాయి. పరిగి, కొడంగల్ పట్టణాల్లో పెద్దగా మంచినీటి ఎద్దడి తలెత్తడం లేదని చెబుతున్నారు. అక్కడ కూడా భగీరథ సరఫరా ఆగిపోతే ఇబ్బందులు తప్పడం లేదు. స్థానిక నీటి వనరుల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు. కొడంగల్‌లో గతంలో తాండూరు కాగ్నా నది నుంచి నీటి సరఫరా చేపట్టారు. ప్రస్తుతం నేషనల్ హైవే పనుల వల్ల పైపులైన్నీ పగిలిపోయాయి. సుమారు 30 ఏండ్ల పాటు కొడంగల్–తాండూరు కాగ్నా పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చారు. ప్రస్తుతం అక్కడ కూడా భగీరథ జలాలే శరణ్యంగా మారాయి. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఎద్దడి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉన్నది.

## గుణపాఠాలు నేర్చుకుంటారా?

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వన్ మ్యాన్ షో అని చెప్పక తప్పదు. ఎప్పటికప్పుడు ఎక్కడ బలంగా ఉన్నాం.. ఇక్కడ బలహీనంగా ఉన్నాం అన్నది తెలుసుకొని అప్పటికప్పుడు వ్యూహాలు మారుస్తూ, కొత్త ఆలోచనలను చేరుస్తూ పార్టీ గెలుపు కోసం ఆయన నిద్ర లేకుండా శ్రమించారు. చివరి నిమిషంలో వ్యూహాలు మార్చకుండా ఉండి ఉంటే ఫలితాలు తారుమారై ఉండేవి. ఒక 24వ వార్డును మినహాయిస్తే మిగతా ఏ వార్డులోనూ కాంగ్రెస్‌కు
రెబల్ బెడద లేకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేయడం చివరి నిమిషంలో ఫలితాలను మార్చింది. మరి మిగతా నాయకులు ఏం చేస్తున్నట్లు.. ఎందుకు పార్టీ విజయం పట్ల వీరు ఆసక్తి చూపడం లేదు.. మిగతా నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించడమే పార్టీని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది అన్న విమర్శలు లేకపోలేదు. పట్టణంలో పెద్ద లీడర్లు అని చెప్పుకునే వారు కూడా వారి వార్డుల్లో బోల్తా పడ్డారు. ఎమ్మెల్యే వెంట చరిష్మా చూపే నాయకులు ప్రజా క్షేత్రంలో కొందరి హవా చతికిల పడింది. మరి

**ఎంపిటిసి ఎన్నికల వరకైనా ఈ పరిస్థితుల్లో మార్పు ఉంటుందా..?**

**ఇక్కడ ఇదే పరిస్థితి..**

నిజం చెప్పాలంటే బీఆర్ఎస్ లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది.. లేకపోతే ఫలితం వేరేలా ఉండేది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను అదే పార్టీలో టార్గెట్ చేస్తున్న వర్గం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వర్గం. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఇది బహిరంగంగానే జరిగింది. బీఆర్ఎస్ లోనే ఆ పార్టీకి పోటీగా తమ అభ్యర్థులను ఎమ్మెల్సీ నిలబెట్టాడనే ఆరోపణలు విపరీతంగా వచ్చాయి. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేను బహిరంగంగా దూషించడం కూడా అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై అధిష్టానం కూడా సీరియస్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీ ఎన్నికలకు ఎమ్మెల్సీని దూరంగా ఉంచారు. అయితే 8వ వార్డులో కౌన్సిలర్ సుధీర్, మరి కొందరు అభ్యర్థులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండగా నిలిచి వారికి గెలుపు కోసం ప్రయత్నించాడని పార్టీలో ఆరోపణలు ఉన్నాయి. ఇది ఎంతవరకు వాస్తవమో తెలియదు.. వచ్చే ఎంపీటీసీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఏ రూట్ కేటాయిస్తారో పార్టీ వర్గాలకే తెలియాలి. ఒకవేళ అదే నిజమైతే బీఆర్ఎస్ లో వర్గ పోరే ఆ పార్టీ కొంప ముంచింది అని చెప్పక తప్పదు.. మరి రానున్న ఎంపిటిసి ఎన్నికల్లోనైనా వీళ్ళు కలిసి పని చేస్తారా.. లేక ఇదేవిధంగా ఒకరి మీద ఒకరు కుట్రలు పండుకుంటూ ఆశించిన విజయానికి దూరం అవుతారా..? అన్నది వేచి చూడాలి. ప్రస్తుతానికైతే ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఈ రెండు పార్టీల మధ్యనే ఉంటుంది. బిజెపి పోటీ చేసిన పెద్దగా ఎక్కడ ఫలితాలు కనిపించకపోవచ్చు. దీనికి కూడా కారణం ఆ పార్టీలో ఉన్న వర్గ పోరు మాత్రమే. వర్గ పోరును వీడి ఒక తాటిమీద ముందుకు సాగగలిగితేనే ఏ పార్టీ అయినా విజయం దిశగా దూసుకుపోతుంది. షాద్ నగర్ నియోజకవర్గం విషయానికి వస్తే ఈ మూడు పార్టీలు కూడా ఈ గుణపాఠాన్ని ఖచ్చితంగా నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.

## వారి పాపాలు ఎంతకాలం?

(మొదటి పేజీ తరువాయి)

వస్తువులో కల్తీ చేయడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, జిల్లా స్థాయిలో ఆహార భద్రత శాఖ, పోలీసులు సంయుక్తంగా నిరంతర దాడులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. తరచూ బయటపడుతున్న ఈ ఘటనలు అధికార యంత్రాంగానికి సవాలుగా మారగా, కల్తీ మాఫియాపై కఠిన చర్యలే శాశ్వత పరిష్కారమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కృత్రిమ పాలను తయారు చేసే సందర్భాల్లో ప్రమాదకరమైన పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. డ్రైడ్ టీ పొడి, కాఫీ క్రీమర్ పౌడర్, ఉప్పు ప్యాకెట్లు, లూజ్ చక్కెర, వెజిటేబుల్ ఆయిల్, యూరియ వంటి పదార్థాలను కలిపి సహజ పాలలాగే కనిపించేలా, రుచి వచ్చేలా తయారు చేస్తారు. అయితే ఇవి పూర్తిగా కల్తీ పదార్థాలే కావడంతో ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీసుకుంటే జీర్ణకోశ సమస్యలు, విషతుల్య ప్రభావాలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఆహార భద్రత అధికారులు ఇలాంటి కల్తీ పాల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## కోటి మంది పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

**కడ్తాల్, ఫిబ్రవరి 27, ప్రభతవార్త :** గ్రామీణ ట్రైబర్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లెర్నింగ్ టూల్ ద్వారా వెనుకబడిన పిల్లల్లో నేర్చుకునే అంతరాలను తగ్గించడంలో సహాయపడేలా పి అండ్ జి శిక్ష దోహద పడుతుందని ప్రాక్టర్ అండ్ గ్యాం బుల్ సంస్థ సీనియర్ డైరెక్టర్ బ్రాండ్ ఆపరేషన్ రజత్ బ్రార్ తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. 74 శాతం మంది తల్లిదండ్రులు చిన్నతనంలో చదువులో ఎదురయ్యే ఇబ్బందులను కేవలం ఒక దశగా మాత్రమే భావిస్తున్నారు. ఇవి బిడ్డ భవిష్యత్తుపై చూపే దీర్ఘకాలిక ప్రమాదాలను వారు తక్కువగా అంచనా వేస్తున్నారన్నారు. అందుకే పి అండ్ జి శిక్ష ద్వారా కోటి మంది పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించటానికి తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 35 వేల మంది విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. భారతదేశంలో 5వ తరగతి చదువుతున్న పిల్లలలో 50 శాతం కంటే ఎక్కువ మంది కనీసం రెండవ తరగతి స్థాయి పాఠాలును కూడా చదవలేకపోతున్నారని తెలిపారు. పునాది


పి అండ్ జి ఇండియా సంస్థ డైరెక్టర్ రజత్ బ్రార్, భారతీయ నటి ప్రణీత సుభాష్, సమీరా రెడ్డి

స్థాయి అభ్యసన లోపాలను సరిదిద్దడం చాలా అవసరం అని తమ సంస్థ భావించిందన్నారు. కేవలం పాఠశాలల మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా, మారుతున్న విద్యా వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా అభ్యసన లోపాలను నివారించడంపై దృష్టి సారించి సమగ్రమైన మార్పులను తీసుకువస్తోందన్నారు.
భారతీయ నటి ప్రణీత సుభాష్ మాట్లాడుతూ.. సగా నికి పైగా వయోజనులు తమ పాఠశాల రోజుల్లో కొన్ని సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నామని ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారనే విషయాన్ని తెలుసుకున్నప్పుడు, అది తన వ్యక్తిగత విషయంగా అనిపించింది. తాను కూడా అప్పట్లో అలాంటి ఆత్మసందేహాన్ని ఎదుర్కొ న్నాను. ఇప్పుడు ఒక తల్లిగా, పిల్లల చిన్ననాటి ఇబ్బందులను ఎంత తేలికగా పట్టించుకోకుండా వదిలేస్తారో తనకు మరింత బాగా అర్థమవుతోంది. పి అండ్ శిక్ష సరైన సమయంలో స్పందించడం తనకు ఎంత గానో నచ్చింది. పిల్లల జీవితాల్లో వారు సాను కూల మార్పును తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.
భారతీయ నటి, సెలబ్రిటీ ఇన్‌ఫ్లుయెన్సర్ సమీరా రెడ్డి మాట్లాడుతూ మనలో చాలా మందికి పాఠశాల రోజుల్లో కొన్ని సబ్జెక్టులలో వెనుకబడిపోయిన జ్ఞాప కాలు ఉంటాయి. ఆ ప్రారంభ అనుభవాలు తరగతి గదికి ఆవల కూడా మన ఆత్మవిశ్వాసాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ సీఈఓ ప్రణవ్ కొఠారి మాట్లాడుతూ ముందుగానే సమస్య లను గుర్తించేలా ఉండే సరైన ప్రణాళిక, పిల్లల అభ్య సన ప్రయాణాలను ఎలా మార్చగలదో తాము క్షేత్ర స్థాయిలో చూస్తున్నాంమని తెలిపారు. పి అండ్ జి శిక్ష తో తమ భాగస్వామ్యం ద్వారా ఈ పరిష్కారాలను భారీ స్థాయిలో అమలు చేయగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డిటిడిఓ రామేశ్వరి, ఏ టి డి ఓ వెంకటయ్య, ఏ సి ఎం ఓ అశోక్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ప్రేమా జవహర్ లాల్ నాయక్, ఉపసర్పంచ్ హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల

**తలకొండపల్లి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రములో శుక్రవారం నాడు గద్దర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ను, కరపత్రాలను విడుదల చేశారు. మార్చి 8న కల్వకుర్తిలో నీ ఏం అర్ ఓ కార్యాలయం సమీపంలో నుం తనంగా ఏర్పాటు చేసిన అతని విగ్రహాన్నీ గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల ఆవిష్క రించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 1984 నుండి గద్దర్ ప్రజల సమస్యల పైన బడుగు బలహీన వర్గాల, అట్టడుగు వర్గాల కోసం కాలుకు గజ్జ కట్టి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలను చైతన్య వంతం చేసారని, అడవి బాట పట్టి తుపాకి రాజ్యం తేవాలని ప్రయత్నంచేశారని పేర్కొన్నారు. అగ్రవర్ణాలు, పెత్తందారులు బూర్జవా పార్టీలు ప్రజలను అనగదొక్కుతూ ఉండ దంతో చూస్తూ ఊరుకోలేక ప్రజలను చైతన్య కోసం జీవితాన్ని త్యాగంచేసినట్లు తెలిపారు. ఈ లాంటి నాయకుని విగ్రహం కల్వకుర్తిలో ఏర్పాటు చేస్తున్నందున మండలంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు పెరుమాళ్ జంగయ్య, బిక్షపతి, బాలయ్య, మాజీ ప్రజాప్రతినిధులు రమేష్ జ్యోతయ్య, నరసింహ, నాయకులు కానాగుల జంగయ్య, బొజ్జన్న, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కందుకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో దిబ్బడగూడ గ్రామానికి మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువగల ఎల్ఈడి లైట్లను స్థానిక సర్పంచ్ మల్లేపల్లి బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జంగారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రతి నాయకుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని అనం తరం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కలిసికట్టుగా పార్టీలక తీతంగా చేపట్టాలన్నారు. దెబ్బడగూడ వీధిలైట్ల ఏర్పాటు కోసం హెచ్ఎండిఏ నిధుల నుండి కిచెన్ గారి లక్ష్మారెడ్డి సురవ వలన మంజూరు చేయించడం జరిగిందని, దీని ద్వారా గ్రామంలో అన్ని ప్రాంతాలలో వీధి దీపాలు వెలుగుతాయని తెలిపారు. ఇకముందు గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి వార్డు మెంబర్లు కందాడి నరేష్ మోతే జంగయ్య నాయకులు సామ వెంకటరెడ్డి విటల్ యూత్ ప్రెసిడెంట్ వరికుప్పల రాజు గంగుల కిష్టారెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**యాచారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం యాచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సైబర్ నేరాల, బ్యాంకు సదుపాయాల గురించి ప్రత్యేకమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా యాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నందిశ్వర్ రెడ్డి, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మాన్య నాయక్ , ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ గ్రామ సర్పంచ్ మస్కు అనితశరణం వార్డు సభ్యులు ప్రదీప్, సాజిద్, శ్రీనాథ్,రెడ్డి లక్ష్మి ్మ, పాషా, యాదయ్య హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ నందిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సైబర్ నేరాల గురించి డిజిటల్ అరెస్టు ఆన్లైన్ మోసాల గురించి పూర్తి గా వివరించడం జరిగింది. ఏదైనా సమాచారం కోసం 1930కి లేదా 100 కి కాల్ చేయాలనీ సూచించారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. 18నుండి70 సంవత్సరాలు ఉన్న వారు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన 20 రూపాయలు కట్టుకుంటే ప్రమాదవసత్తు ఆక్సిడెంట్ అయి చనిపోయిన వ్యక్తి యొక్క నామినికి 2లక్షలు బ్యాంకు ఇవ్వడం జరుగుతుంది అలాగే 18నుండి 50 సంవత్సరాలు ఉన్న వారు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా 436రూపాయలు కట్టుకుంటే జబ్బు బారిన పడి చనిపోయిన 2లక్షల రూపాయలు నామినికి రావడం జరుగుతుంది అని చెప్పారు అలాగే గ్రామ సర్పంచ్ అనిత మాట్లాడుతూ.. బ్యాంకు సేవలను అందరు వినియోగించుకొని రీద్రీ తప్పకుండ చేయించుకోవాలని చెప్పారు సైబర్ నేరల బారిన ఎవ్వరు పడకూడదు అని గ్రామంలో ప్రతి ఒక్కరు బీమా కట్టుకుంటే వారి కుటుంబానికి భరోసా గా ఉంటుంది చెప్పడం జరిగింది అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ పై వెంకటేష్,బర్ల మల్లేష్ యాదవ్, ఎస్.కె రఫియా గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐ నందీశ్వర్ రెడ్డి

## ప్రమాదాల నివారణకు చైతన్యం తీసుకురావాలి

-జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రూపొందించిన 'అరైవ్..అలైవ్' కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా పోలీసులు శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగాంగా పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో పోలీసుశాఖ ఆధ్వారనయంలో ఉచిత కంటి వైద్య శిబిరం, ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన ఉన్నప్పటికీ, వాహనదారులు చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిలిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల ప్రాణాలు మాత్రమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు కూడా డ్రైవర్ల చేతుల్లోనే ఉంటాయని ఎస్పీ తెలిపారు. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతోపాటు ఎదుటివారిని కూడా సురక్షితంగా ఉంచగలమని పేర్కొన్నారు. ప్రమాదాలనివా రణకు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకు రావడానికి క్షేత్రస్థాయిలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, అదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా కంటి చూపు లోపాలు ఉన్న డ్రైవర్లకు రాత్రి వేళల్లో ప్రమాద ముప్పు ఎక్కువగా ఉంటుందని ఆమె సూచించారు. డ్రైవర్లందరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం ఆటో, కార్, బస్సు, లారీ డ్రైవర్లు, విద్యార్థులు, యువతతో కలిసి ఆమె రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా

## బడుగులపై కొరడా

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ళు కోల్పోయే బాధితులకు ముందుగా ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి ప్లాట్లు ఇవ్వకుండానే ఇళ్ళు ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ బాధితులకు ఇస్తామని చెప్పిన ప్లాట్లు ఇవ్వడానికి ఇంకా సిద్ధం కాలేదు. పైగా ఇళ్ళు అద్దెకు లభించడం కష్టంగా ఉండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సరే ఆలయం కోసం ప్రతి ఒక్కరం తమ స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగానే ఉన్నాం. కానీ ప్లాట్లు ఇచ్చిన అనంతరమే 6 మాసాలు గడువు ఇవ్వాలని కాలనీవాసులు అధికారులను కోరారు.ఎలాంటి గడువు ఇవ్వమని ఇళ్ళు ఖాళీ చేయని పక్షంలో రెండు రోజుల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ హెచ్చరించారు.

**ఇళ్ళకు స్థలాలు కేటాయించకుండా ఖాళీ చేయించడం సరికాదు :**

ఇంటి నష్ట పరిహారంతో పాటు ఇళ్ళకు స్థలాలు ఇచ్చి 6 నెలల గడువు ఇస్తామని గతంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు చెప్పడం జరిగిందని కాలనీవాసులు పేర్కొన్నారు.ఇప్పుడు వచ్చి ఇంటిని ఖాళీ చేయాలని చెబితే ఎక్కడికి వెళ్తాం. రోడ్డుపై బతకాల అంటూ ఇంటి స్థలం ఇచ్చి 6 నెలల గడువు ఇవ్వండి అప్పుడు ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.ఆలయ నిర్మాణానికి ఎవ్వరూ వ్యతిరేకం చేయమని కాలనీవాసులు శిరుసని శ్యాంసుందర్ అన్నారు.

**తప్పుడు లెక్కల అంచనాలు :**

తమ ఇళ్ళు 2009 సంవత్సరంలో నిర్మాణం చేసుకున్నామని, కానీ అధికారులు 45 సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణం చేసుకున్నారని తక్కువ లెక్కవేసి చెక్కు ఇస్తున్నారు. కొత్త ఇంటికి ఎంత నష్టపరిహారం వస్తే అంత ఇవ్వండి మేమే ఖాళీ చేసేందుకు సిద్దం. కానీ తక్కువ నష్టపరిహారం ఇచ్చి ఖాళీ చేయమనడం, కరెంటు కట్ చేస్తామని దౌర్జన్యం చేయడం సరికాదని కాలనీవాసి కృష్ణయాదవ్ అన్నారు.

**ప్రజలకు ఎవ్వరికి నష్టం జరుగకుండా చూస్తాం :**

ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదు.చెక్కులు ఇచ్చిన సమయంలోనే ఎక్కడైనా ఇళ్ళు చూసుకోవాలని చెప్పాం.ఇప్పటికైనా ప్రజలు సహకరించి ఇళ్ళు ఖాళీ చేయాలి.ప్రజలకు మేము అన్ని విధాలుగా సహకరిస్తాం.అందుకోసమే శుక్రవారం ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి పరిస్థితిని వివరించడం జరిగింది.తమతో పాటు తహశీల్దార్ రాంబాబు,సీఐ శ్రీధర్‌రెడ్డి,ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి,ఎస్సై జీవీ.సత్య నారాయణతో పాటు అన్ని శాఖల అధికారులను తీసుకొని వెళ్ళి మాట్లాడడం జరిగిందని మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ తెలిపారు.

## రక్తదానం మరొక్కరికి ప్రాణదానం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: రక్తదానం మరొక్కరి ప్రాణాన్ని కాపాడుతుందని విజ్ఞాన్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అప్పారావునాయుడు అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్ విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం, స్ఫూర్తి ఆర్గనైజేషన్ సంయుక్తంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు మేకల పద్మారావు లయన్స్‌క్లబ్ జోనల్ హెడ్ ధర్మారెడ్డి లతో కలిసి ప్రారం భించారు. ఈమేరకు ప్రిన్సిపాల్ అప్పారావునాయుడు మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఆపోహాలు వీడి రక్తదానానికి మందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులకు పద్మారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఏ.శ్రీలత, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త ప్రవళిక, ప్రత్యూష, పూజశ్రీ, హరిత, అధ్యాపకులు పాల్గొన్నారు.


రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ పద్మారావు

## నమ్మకాన్ని నిలబెట్టుకుంటేనే..

(మొదటి పేజీ తరువాయి)

నాయకుని లక్షణం ప్రజల సంక్షేమం.. అభివృద్ధి కావాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించారు. నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ రాబోయే ఏ ఎన్నికలైనా బిజెపి అభ్యర్థుల విజయమే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా ఎన్నికైన వివిధ గ్రామాలకు చెందిన 12 మంది బిజెపి సర్పంచులను, పలువురు ఉపసర్పంచ్‌లను, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కదారి జంగయ్య యాదవ్ సాదా మల్లారెడ్డి లక్ష్మణ్ ముదిరాజ్ అమరేందర్ రెడ్డితోపాటు మాజీ ప్రజాప్రతినిధులు శక్తి కేంద్ర ఇన్చార్జులు భూత అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.


అవుషాపూర్‌లో చెన్నపట్నం కాఫీ హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## మెరుగైన సేవలందించాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో శుక్రవారం చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ షాప్‌ను ఆయన ప్రారంభించారు. పన్నాల ప్రతాపరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నూతనంగా ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ షాప్‌ను ప్రజాప్రతినిధులు, నాయకుల విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా విచ్చేసిన అతిథులను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈకార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ దొంకెన బిక్షపతిగౌడ్, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, నాగులపల్లి రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మండల అధ్యక్షులు కర్రె రాజేశ్, సొసైటీ మాజీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఉపసర్పంచులు ఎలసాని అయిలయ్యయాదవ్, ఆకిటి సుధాకర్‌రెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, మాజీ వార్డుసభ్యులు కంచర్ల వెంకట్‌రెడ్డి, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, దొంకెన శంకర్‌గౌడ్, ఎరుకల దుర్గరాజుగౌడ్, నాయకులు ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, బద్దం జగన్మోహన్‌రెడ్డి,కవాడి మాధవరెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, కవాడి వామన్‌రెడ్డి, బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న ఠాగూర్ బాలాజీ సింగ్

## సర్పంచ్ అనితకి బిఆర్ఎస్ నేతలు పరామర్శ

**తలకొండపల్లి ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తలకొండపల్లి మం డల పరిధిలోని దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తండ్రి కానుగుల రాములు(62) గురువారం సా యంత్రం మృతి చెందారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ కమిటీ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, బిఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లా డుతూ కానుగుల రాములు మృతి చెందడం బాధాకరమని, అతని కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తపరిచారు.


భూమి పూజ చేస్తున్న సర్పంచ్ గ్రామస్తులు

## ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

**యాచారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** యాచారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం సర్పంచ్ అనిత శరణం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో అతి పురాతనమైన ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణం కోసం ఇచ్చిన హామీని నెరవేర్చు కుంటున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. కోరిన కోరికలు తీర్చే ఎల్ల మ్మ గుడి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తా మ న్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ సభ్యులు జిల్లా శ్రీనాథ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్తు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, పూజారి గురువు హరిబాబు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**కందుకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పంచాయతీ వార్డు సభ్యులకు అందించిన శిక్షణ మెలకువలను గ్రామాల అభివృద్ధిలో ఉపయోగించాలని ఎంపీడీవో సరిత వార్డు సభ్యులకు సూచించారు. ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకూ మండల కేంద్రంలో మొదటి విడత జరిగిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో పాల్గొని వార్డు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. వార్డు సభ్యులుగా ప్రజలు తమపై నమ్మకం ఉంచి అవకాశాన్ని కల్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందేలా ప్రజా సమస్యలను తెలుసుకొని పాలకుల దృష్టికి తీసుకువచ్చేలా పనిచేయాలని సూచించారు. గ్రామాలలో మౌలిక వసతుల అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 100 మంది వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 12 గ్రామపంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శిలు ఎంపీఓ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి తాగు నీరు అందించడమే లక్ష్యం


బోరు వేయిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

**పెద్దేముల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి తాగు నీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ డివై నర్సిములు అన్నారు. వేసవిని దృష్టిలోఉంచుకొని శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని 11వ వార్డులో బోరు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డివై నర్సిములు మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా బోరు వేయించడం జరిగిందని అన్నారు. ప్రతి ఇంటికి తాగు నీరు అందించి ప్రజల దాహార్తిని తీర్చెం దుకు ముందస్తుగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డివై ప్రసాద్, వార్డు మెంబర్ అంజి, కారోబార్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

చైర్మన్, కౌన్సిలర్‌కు సత్కారం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన అగ్గనూర్ బస్వ, కౌన్సిలర్ మురళీమోహన్(అప్పి) ని సన్మానించిన్న ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందే సురేష్, ఏలుకుర్తి నారాయణ, మురళీధర్ శివ కరుణాకర్, గజవాడ యశ్వంత్ రాజ్, వేములు బాబు, మలిపెద్ది శ్రీనివాస్ బండారి శంకర్ గుప్తా గుడిపాటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.


నూతన బోరు మోటర్‌ను ఏర్పాటు చేయిస్తున్న సర్పంచ్

## తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ కృషి

**కొడంగల్, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు గ్రామ సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్య తెలిపారు. శుక్రవారం గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో పాఠశాల ప్రహరిగోడ ఎదుట 5వ వార్డుల్లో సర్పంచ్ వెంకటయ్య అద్వర్యంలో నూతన బోరు మోటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా ముందస్తుగా నూతన బోరు మోటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్యామల్ గోకుల్‌సింగ్, నాయకులు దత్తుసింగ్, కిషన్‌సింగ్, బాల్‌రాజ్, అవోక్, అచ్చప్ప, సాయిలుతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.


కొల్తూర్ గ్రామాన్ని సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకున్న మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, పాల్గొన్న కమిషనర్ పవన్‌కుమార్, తదితరుల దృశ్యం

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు

**..మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి పేర్కొన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపల్‌పరిధిలోని కొల్తూర్ గ్రామంలో ఆయన పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జామ్ రవి మాట్లాడుతూ మున్సిపల్‌పరిధిలోని అన్ని వార్డుల వారీగ పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించటానికి, అభివృద్ది పనులు చేపట్టటానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కొల్తూర్‌లో పెద్ద కాలువ పూడిక తీసి, మిషన్‌భగీరథ నీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు మరమ్మతు పనులపై అధికారులతో చర్చించి పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. తొలిసారి గ్రామాన్ని సందర్శించి చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లను స్థానిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, వైస్‌చైర్మన్ శశిరేఖ, కౌన్సిలర్లు నీరజ్‌గౌడ్, రమేష్, డిఈ స్ఫూర్తి, మేనేజర్ ఉషారాణి, ఆర్ఐ రాజేశ్వర్‌రెడ్డి, మిషన్‌భగీరథ ఎఈ అభిషేక్, ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, దత్తుగౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అనురాగ్ యూనివర్శిటీకి లభించిన ఎన్పిటిఎల్ అవార్డును సిఈఓ నీలిమకు అందజేస్తున్న లోకల్ చాప్టర్ ఇంఛార్జీ ఎల్. శ్రీనివాస్ నాయక్.

## ప్రతిష్ఠాత్మక ఎన్పిటిఎల్ అవార్డుకు ఎంపికైన అనురాగ్ యూనివర్శిటీ

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:** వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీకి ప్రతిష్ఠాత్మక ఎన్పిటిఎల్ అవార్డు లభించినట్లు కళాశాల శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. అనురాగ్ యూనివర్శిటీలోని ఎన్‌పిటిఈఎల్ లోకల్ చాప్టర్‌కు 200 కళాశాలలు, యూనివర్శిటీ విభాగంలో ఏ రేటింగ్‌తో అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ అవార్డుతో యూనివర్శిటీ గౌరవం, ఉన్నత విద్యా ప్రమాణాలు, నాణ్యమైనబోధనకు నిదర్శనంగా నిలుస్తోందని ఎన్‌పిటిఈఎల్ లోకల్ చాప్టర్ ఇంఛార్జ్ ఎల్. శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ సుదర్శన్ అయ్యంగార్, ఎన్‌పిఐఇయల్ కో ఆర్డినేటర్ అంద్రూ తంగరాజ్‌లచే అవార్డు అందుకున్నట్లు శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. యూనివర్శిటీకి అవార్డు సాధించడంతో యూనివర్శిటీ సీఈవో నీలిమ, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ వి. విజయ్‌కుమార్, అసోసియేట్ డీన్ కె. శ్రీనివాస చలపతులు అభినందించినట్లు తెలిపారు.

## దక్షిణ భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయండి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:** ఈ నెల 28 వతేదిన నగరంలోని నాంపల్లి తెలుగు యూనివర్శిటీలో జరిగే దక్షిణ భారతదేశ యాదవ ప్లీనరీ సమావేశానికి పెద్ద ఎత్తున యాదవులు తరలిరావాలని యాదవ హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజ్‌గిరి అధ్యక్షుడు మెట్టు గణేశ్ యాదవ్ శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో యాదవులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం

**చేవెళ్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికలు విజయం సాధించిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లుగా గెలుపొందిన ప్రతి ఒక్కరికీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగా రెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ సందర్బంగా పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గ్రామాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, సకాలంలో వారికి బిల్లులు వారి అకౌంట్‌లలో పడుతున్నాయని, ఏప్రిల్‌లో రెండో విడత ఇండ్లకు




మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దిని పట్టించుకోలేదని, తద్వారా గ్రామాలు, మున్సిపాలిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయన్నారు, గ్రామాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని కోరారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 500 కే సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ చేశామని, దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్నబియ్యాన్ని ఇస్తున్నామని తెలిపారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు ..ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు , అసెంబ్లీ ప్రెసిడెంటలు , సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు .

## కోతుల నివారణకు జాలీలు పంపిణీ

**ధారూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రైతులకు ప్రధాన సమస్యగా మారిన కోతుల బెడద నుండి విముక్తి కలిగించి, గ్రామాల ు కోతుల రహితంగా మార్చడమే లక్ష్యంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక వి నూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ధారూర్ మండలం కొండాపూర్ కలాన్ గ్రామంలో ఎంపీ కొం డా ప్రత్యేక శ్రద్ధతో రూపొందించిన కేజెస్ జాలీల ు (బోన్ల ు) రైతులకు పరిచయం చేశారు. సుమారు 150 నుండి 200 కోతుల ు ఒకేసారి పట్టే సామర్థ్యం గల ఈ ప్రత్యేక జాలీల ు ఎంపీ స్వయంగా తయారు చేయించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో కోతుల సమస్య ను శాశ్వతంగా పరిష్కరించాలనే గట్టి పట్టుదలతో ఎంపీ ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, నర్సాపూర్ సర్పంచ్ బీర్ల రాజు, మాజీ సర్పంచ్ పరమేష్ లతో పాటు వార్డు సభ్యులు లాలయ్య, రైతులు కుర్వ యాదయ్య, గంతల అంజిల్ రెడ్డి, వడ్ల సంగమేష్, లాల్ రెడ్డి, వీరా రెడ్డి, సంగమేష్ కేశపల్లి, బాలయ్య కేశపల్లి తదితరులు పాల్గొన్నారు.



### గో ఆధారిత వ్యవసాయం ద్వారానే ..

## రోగరహిత భారతదేశాన్ని నిర్మిద్దాం

**అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు సాయిరెడ్డి**

**అన్నోజిగూడలో ఘనంగా కొనసాగుతున్న అఖిల భారత కిసాన్ సంఘ్ సభ సమావేశాలు**

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:** గోఆధారిత ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలతోనే రసాయన రహిత రోగరహిత భారతదేశాన్ని నిర్మిద్దామని అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు కె. సాయిరెడ్డి అన్నారు. పోచారం డివిజన్ అన్నోజిగూడ రాష్ట్రీయ విద్యా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అఖిల భారత కిసాన్ సంఘ్ సభ ప్రారంభమైంది. ఈ సందర్బంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జాతీయ అధ్యక్షుడు కె. సాయిరెడ్డి స్వాగత ప్రసంగం చేస్తూ దేశ రైతాంగ సమస్యల పరిష్కారానికి తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణం కావాలంటే రైతులందరూ గో ఆధారిత రసాయన రహిత ప్రకృతి వ్యవసాయం చేసి తక్కువ పెట్టుబడితో పంటలు పండించి దేశ ప్రజలకు సహజమైన ప్రకృతిమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. అఖిల భారత కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహిని మోహన్ మిశ్రా మాట్లాడుతూ



.అన్నోజగూడ రాష్ట్రీయ విద్యాకేంద్రంలో జరుగుతున్న అఖిల భారత కిసాన్ సంఘ్ సభ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న సంఘ్ జాతీయ అధ్యక్షుడు కె. సాయిరెడ్డి.

దేశవ్యాప్తంగా భారతి కిసాన్ రాష్ట్ర కమిటీ కార్యకర్తలు, రాష్ట్ర కమిటి చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. దేశంలోని కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, మార్కెట్ సమస్యలు, రైతులకు సబ్సిడీలు, ఎరువుల సబ్సిడీ, పంటల బీమా తదితర గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం, భారతీయ వ్యవసాయంలో మహిళల పాత్ర గో ఆధారిత కృషి విజ్ఞానం తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అఖిల భారత సంఘటన కార్యదర్శి దినేశ్ కులకర్ణి, దక్షిణ మధ్యక్షేత్ర సంఘటన కార్యదర్శి దోనూరు రాము, కుమార స్వామి, కొండబాబు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అఖిల భారత సంపర్క్ ప్రముఖ్ రామ్‌లాల్, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, అఖిల భారత కిసాన్ సంఘ్ సంసంగ్ రాష్ట్ర నాయకులు రంగారావు, మురళీ కృష్ణంరాజు, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన దేశంలోని ఆయా రాష్ట్రాలకు చెందిన అఖిల భారత కిసాన్ సంఘ్ ప్రతినిధులు.

## నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి**

**షాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాలని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతరెడ్డి తెలిపారు. అర్ యు అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం షాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటిస్తూ సురక్షి తంగా గమ్యం చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ఉన్నవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు


పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసిన దృశ్యం

నడపకూడదన్నారు. రోడ్డు నిబంధనలు పాటించని వారిపై చటపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్, రమేష్, పోలీస్

## ఘనంగా మైసమ్మ జాతర

**దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ ఎన్.ప్రశాంత్**

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 27ప్రభాతవార్తః** కొడంగల్ మండల పరిధిలోని మైసమ్మతండా శివారులో అడవుల మైసమ్మ జాతర ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ మైసమ్మను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, తండావాసులు చైర్మన్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు, శంకర్‌నాయక్, ఓంప్రకాశ్, సంఘప్ప, తండావాసులు పాల్గొన్నారు.



## లాల్‌గడిమలక్‌పేట్‌లో మురికినీటి సమస్యను పరిష్కరిస్తాం

**..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో ఉన్న మురికినీటి కాలువ సమస్యను పరిష్కరించటానికి, అదే విధంగా మంచినీటి సమస్యను కూడ తీర్చటానికి తగు చర్యలు తీసుకుంటామని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో ఉన్న మురికి సమస్య, మంచినీటి సమస్యలు, రోడ్ల సమస్యలను పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పెద్ద సమస్యగా ఉన్న మురికి కాలువ సమస్యను చర్యలు తీసుకుంటామన్నారు. మంచినీటి సమస్యను తీర్చటానికి కొత్త బోర్లు వేయిస్తామన్నారు. అవసరమైన చోట కొత్త పైప్‌లైన్లు వేసి సమస్యలు తీరుస్తామన్నారు. రోడ్ల సమస్యను కూడ పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కమిషనర్ చంద్రశేఖర్, వైస్‌చైర్మన్ కన్‌రెడ్డి మాలతి మాదవరెడ్డి, కౌన్సిలర్లు కైర గణేశ్, బి.మౌనికబాబు, తలారి స్వప్నరామ్‌ప్రసాద్, చీదు వనజశ్రీనివాస్‌రెడ్డి, ఏఈ సన, మాజీ సర్పంచు చీదు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లాల్‌గడిమలక్‌పేట్‌లో ఉన్న మురికినీటి సమస్యను పరిశీలించిన అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి, పాల్గొన్న కమిషనర్ చంద్రశేఖర్, పలువురు కౌన్సిలర్లు, నాయకుల దృశ్యం

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషి

**..మేడ్చల్ ఎంఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్**

**..ఉద్దెమర్రిలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా కృషి చేస్తామని మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్ తెలిపారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని ఉద్దెమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కావటంతో ప్రారంభించి లబ్దిదారులు బురిగల మనితా-నర్సింహ్మా, గుండాల అనురాధ -నరసింహలతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వారితో చేయించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మించటం జరుగుతుందని, 5లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం పూర్తికి ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉన్న వారు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందిస్తూ ఉండటంతో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరగటం లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. ఆ తరువాత అంగన్‌వాడి కేంద్రాలను చైర్మన్ బి.నర్సింలుయాదవ్, కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, గ్రామ కౌన్సిలర్లు ముగ్గురు లతలు అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేసి పిల్లల, తల్లుల గురించి కేంద్రాల్లో వసతుల గురించి అంగన్‌వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించటానికి కృషి చేస్తామని వారు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పెద్దిరెడ్డి శ్రీలత, దోసకాయల లతవెంకటేశ, లతాభూపాల్, గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌ముదిరాజ్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు నేమూరి విష్ణుగౌడ్, పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్, ఎ.లక్ష్మణ్, బాల్‌నర్సింహ్మా, శ్రావణ్‌గుప్త, గురువయ్య, రాజిరెడ్డి, నాగేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ఉద్దెమర్రిలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమాన్ని చేయించిన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, కౌన్సిలర్లు తదితరుల దృశ్యం


కంప్యూటర్ అందిస్తున్న విద్యాధికారి వెంకట్

## ప్రతిభ కనబరచిన విద్యార్థికి కంప్యూటర్ అందజేత

**దోమ, పిబ్రవరి 27, ప్రభాతవార్త:** పరిగిలో సాఫ్ట్‌లైన్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఆంజనేయులు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు కంప్యూటర్ టాలెంట్ టెస్టు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరము నిర్వహించే పోటీల్లో ఈ సంవత్సరముకూడా సుమారుగా 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరిలో దోమ గ్రామానికి చెందిన గౌరారం రాఘవేందర్‌రావు కుమారుడు అంకిత్‌రావు విజయం సాధించాడు. దోమ ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అంకిత్‌రావు ప్రతిభ కనబరచి ఉత్తీర్ణత సాధించడముతో సాఫ్ట్‌లైన్ కంప్యూటర్ నిర్వహకులు ఆంజనేయులు ఒకలక్ష రూపాయల విలువ గల కంప్యూటర్‌ను దోమ మండల విద్యాధికారి వెంకట్, ప్రదానోపాద్యాయులు ఆంజనేయులు చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భముగ ప్రధానోపాద్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణ కంప్యూటర్‌లో నైపుణ్యత ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో గైడ్ టీచర్ మల్లేశం, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## అమర వీరజవాన్ విగ్రహం ఏర్పాటు


విగ్రహం ప్రారంభిస్తున్న మాజీ సైనికులు

**దోమ, పిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాదాపూర్ గ్రామములో గత ఆరు నెలల క్రితంవిధుల్లో ఉండి అకాలమరణం చెందిన తోకని శ్రీనివాస్ మృతి చెందడముతో శుక్రవారంనాడు గ్రామములోవిగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగ మాజి సైనిక ఉద్యోగ సంఘం వికారాబాద్ జిల్లా ఆధ్వర్యములోనృత్య కళాబృంద, సైనిక విన్యాసాలతో అలరించి గ్రామములో విగ్రహం ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమములో గ్రామ సర్పంచ్ క్రిష్ణ, బిజెపి నాయకులు ముకుంద నాగేశ్వర్, మాజిసైనిక ఉద్యోగులు గురునాథ్‌రెడ్డి, లింగమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి!

**కొందుర్గు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మల్లన్న జాతరలో దాడి, పసిపాప హత్య కేసులో నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షి ంచాలని ఎస్సీ ఎస్టి బిసి జెఏసి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారంనాడు మండల కేంద్రంలోని ముఖ్య కుడిలో ఎస్సీ ఎస్టి బిసి జెఏసి బహుజన నాయకుల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతరలో అగ్రవర్ణాల వారు చాకలి కులంపై దాడి, బాలిక హత్యను ఖండిస్తూ నింది తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల బిక్షపతి , దర్గా వెంకటేష్, రాధాకృష్ణ, రాయి కంటి గోపాల్, కాశ యాదయ్య, చేవెళ్ల గోపాల్, మిద్దె ఇళయరాజా, చెరుకుపల్లి అమరేందర్ పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారకులను శిక్షించాలి

**నందిగామ మండల ఎస్సీ ఎస్టి బిసి జెఎసి డిమాండ్**


నాగర్ కర్నూల్‌లో ధర్నా శిబిరంలో మద్దతు తెలుపుతున్న జెఎసి నాయకులు ఎర్రగారి స్వామి .

**నందిగామ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసిపాపను పొట్టన పెట్టుకున్న కారకులను కఠినంగా శిక్షించాలని నందిగామ మండల ఎస్సీ ఎస్టి బిసి జెఎసి నాయకుడు ఎర్రగారి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్‌లో 6 రోజు కొనసాగిన ధర్నా శిబిరంలో రంగారెడ్డి జిల్లా ధర్మసమాజ్ పార్టీ కార్యదర్శి భవాని శేఖర్ మహరాజ్ ,కొత్తూరు మండల జేఏసీ ఇన్చార్జి యాదగిరి మహారాజ్‌లతో కలిసి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారికి మద్దతు పలికారు.



మున్సిపల్ కమీషనర్‌కు చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

## పన్నుల వసూల్లో మున్సిపల్ చైర్మన్ చొరవ

**రూ.4.52లక్షల మార్కెట్ బకాయిల చెల్లింపు**

**కొడంగల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కొడంగల్ మున్సిపల్‌కు బకాయి ఉన్న పన్నులపై మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా కొడంగల్ వ్యవసాయ మార్కెట్ నుంచి మున్సిపల్‌కు రావాల్సిన పన్ను రూ.7.50 లక్షలకుగాను శుక్రవారం రూ.4.52,880 వసూలు చేశారు. ఈ మేరకు కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్ శుక్రవారం మున్సిపల్ చైర్మన్‌కు చెక్కును అందజేశారు. మిగితా రూ.3లక్షలు రానున్న మార్చి నెల చివరిలోగా అందిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. కాగా చైర్మన్‌గా ఎన్నికైన నందారం ప్రశాంత్ మొదటిసారి మార్కెట్‌కు విచ్చేసినందుకు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి దేవదత్తు, సత్యం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి అదనపు బస్సులు నడపాలి

**దౌల్తాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాలకు అదనపు బస్సులు నడపాలని ఆయాగ్రామాల ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు. మండల పరిధిలోని దౌల్తాబాద్-కోస్గి, బాలంపేట్-కొడంగల్ తదితర గ్రామాలకు ఒకేఒక్క బస్సు నడవడంతో విద్యార్థుల పరిస్థితి చాలా ఘోరంగా తయారైందన్నారు. మండలంలోని పలుగ్రామాలకు అందుబాటులో బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయివేటు వాహనాలను ఆశ్రయించవలసి వస్తుందని ,ప్రయివేటు వాహనాలవలన ప్రమాదభరితమైన ప్రయాణం చేస్తున్నామన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలకు ఒకేఒక్కబస్సు నడపడంతో బస్సులో కూర్చొని ప్రయాణించడానికి స్థలంలేక ప్రమాదభరితంగా ఉందన్నారు. చిన్నపిల్లలు కూడా బస్సుపైఎక్కి ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు ఎలాంటి ఘోరప్రమాదాలు జరగకముందే వెంటనే స్పందించి మండలంలో అదనపు బస్సులు నడపాలని ఆయాగ్రామాల ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.



మంటల్లో కాలిపోతున్న లారీ

## లారీ దగ్ధం

### అకస్మాత్తుగా ఇంజన్‌లో చెలరేగిన మంటలు

మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

**షాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** నడుస్తున్న లారీ ఇంజన్లో మంటలు చెలరేగి దగ్ధం అయినా సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. షాద్నగర్ నుండి గ్రావెల్ లోడుతో షాబాద్‌కు వస్తున్న లారీ మార్గమధ్యలోని అంతారం స్టేజి సమీపమునకు రాగానే ఒక్కసారిగా ఇంజన్ నుండి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ లారీని రోడ్డుపక్కగా నిలిపివేసి దిగిపోయాడు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో, వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే లారీ ముందు భాగం పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.



శామీర్‌పేట సొసైటీ వద్ద రైతన్న డైరీని ఆవిష్కరించిన దృశ్యం

## శామీర్‌పేట సొసైటీ వద్ద రైతన్న డైరీ ఆవిష్కరణ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

శామీర్‌పేట సొసైటీ వద్ద రైతన్న డైరీని రైతు ఇలాసాగరం సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శుక్రవారం శామీర్‌పేటలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఎఐకెఎస్) జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కోశాధికారి పుంజరి చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం కోశాధికారి డిజి నరేంద్రప్రసాద్ పాల్గొని రైతన్న డైరీని ఆవిష్కరించారు. రైతన్న డైరీ-2026 రైతులకు కరదీపికగా ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ్మా, జిల్లా అధ్యక్షులు జంగయ్య, గౌరవాధ్యక్షులు సామల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్, జిల్లాసభ్యులు బి.రాజిరెడ్డి, చీర్ల కౌసల్య, కౌన్సిల్ సభ్యులు పి.చంద్రయ్య, పి.నరసింహ్మా, మూడుచింతలపల్లి సత్యనారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో

## అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన

..రక్షణాత్మక డ్రైవింగ్‌పై విద్యార్థుల్లో చైతన్యం

..శామీర్‌పేట పోలీస్ డిఐ రాజు



శామీర్‌పేట మండలంలో పాఠశాలలో విద్యార్థులకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కల్పించిన డిఐ రాజు,ఎస్ఐలు నవీన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డిల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న తూంకుంటలోని పాఠశాలలో, ఉప్పరిపల్లిలోని కళాశాలలో విద్యార్థులకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతాపై అవగాహన కార్యక్రమాన్ని శామీర్‌పేట పోలీస్ డిఐ రాజు నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని విజన్ స్కూల్‌లో, ఉప్పరిపల్లిలోని ఎక్సలెన్షియా కళాశాలలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత ..రక్షణాత్మక డ్రైవింగ్‌పై విద్యార్థుల్లో చైతన్యం కల్పించటానికి శామీర్‌పేట పోలీసులు శ్రీకారం చుట్టారు. శామీర్‌పేట డిఐ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌రెడ్డి, శామీర్‌పేట ఎస్ఐ శివవర్ధన్‌రెడ్డిలు విద్యార్థులకు రోడ్డు భద్రతా నియామాలను తెలియజేశారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపటం వల్ల కలిగే చట్టపరమైన, ప్రాణాపాయమైన పరిణామాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలను పాటించటం ఎంతో ముఖ్యమని, నిర్లక్ష్యంగా నడపటం వల్ల ప్రమాదకర సంఘటనలు జరుగుతాయని వివరించారు. ప్రధానంగా వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. హెల్మెట్, సీటబెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. వేగపరిమితులను ఖచ్చితంగ పాటించాలని, ట్రాఫిక్ సంకేతాలు, నియమాలను పాటించాలన్నారు. మైనర్ వయస్సులో డ్రైవింగ్ చేయరాదని, చట్టరీత్యనేరమని విద్యార్థులకు సూచించారు. ఆయా పాఠశాల ,కళా శాలల సంబంధితులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో బాలుడు ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** తండ్రి మందలింపుతో ఓబాలుడు మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిది లో చోటుచేసుకుంది.

ఘట్‌కేసర్ శాంతినగర్‌కు చెందిన మహమ్మద్ అతావుల్లా కుమారుడు (17) చదువు మానేసి ఇం ట్లోనే ఖాళీగా ఉంటున్నాడు. బోడుప్పల్‌లోని ఓప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతుండగా విద్యపై ఆసక్తి లేక కొద్దిరోజులుగా కళాశాలకు వెళ్లడం లేదు. పనికోసం మహారాష్ట్రకు కూడా వెళ్లి అక్కడ పని చేయకుండా తిరిగి ఘట్‌కేసర్‌కు వచ్చి కొద్దిరోజులుగా ఖాళీగా ఉంటున్నాడు. ఈక్రమంలో ఏదైనా పని చేసుకోవాలని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురైన బాలుడు శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు.

సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు వెంటనే అతడిని సామాజిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తండ్రి మహమ్మద్ అతావుల్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ ఎ.శేఖర్ తెలిపారు.

# డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ

### నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాలకు ముప్పు తేవద్దని ఎస్‌పి హితవు

**పరిగి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** రోడ్డు భద్రతలో నిర్ల క్ష్యం వహిస్తే ప్రాణాలకే ముప్పు అని, విలువైన ప్రాణా లను పోగొట్టుకోవద్దని వికారాబాద్ జిల్లా ఎస్పి స్నేహా మె హ్రా హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు నిర్వహించిన అవగాహనా ర్యాలీలో ఎస్పి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ రవాణా సంఘాలకు చెందిన డ్రైవర్లకు ప్రముఖ కంటి ఆసుపత్రి మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారు. రహదారి భద్రతకు మూలం, డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ వల్లే



అవగాహన ర్యాలిలో పాల్గొన్న ఎస్పి స్నేహ మెహ్రా

సాధ్య మవుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.. ఈ సదస్సులో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతోనే అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని, ప్రమాదాలకు గురై అనాథలవుతున్నారని , నిర్లక్ష్యాన్ని వీడాలని తెలిపారు. ముఖ్యంగా వృత్తిపరమైన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలకు కారణమ వుతున్నారని పేర్కొన్నారు. క్రమశిక్షణ పాటిస్తే తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని పేర్కొన్నారు. కంటి చూపు లోపాలు ఉన్న డ్రైవర్లకు రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. కళ్లజోడులను తప్పనిసరిగా వినియో గించాలని కోరారు.

హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు, వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటో, కార్, బస్సు, లారీ హెవీ వెహికల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు సదస్సులో పాల్గొన్నారు.

డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఓ వీరేందర్ నాయక్, డిపో మేనేజర్ కృష్ణమూర్తి, మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ ఆశోక్, పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, ఇతర



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## గ్రామీణ అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనది అన్ని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ముచ్చంతల్ స్వర్ణ భారతిట్రస్ట్ లో షాద్ నగర్ నియోజకవర్గం లోని సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వనరుల సమర్థ వినియోగం, పారిశుద్ధం మరియు మౌలిక వసతుల ఏర్పాటులో ముందుండి ప్రజలను మెప్పించి మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంబులెన్సు, ఫార్మా సేవలు మరింత విస్తృతం



ఘట్‌కేసర్‌లో వన్‌హెల్త్ ఫార్మసీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్సు, మందుల సేవలను మరింత విస్తృత పరుచుతున్నామని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్‌లో శుక్రవారం ఆయన వన్‌హెల్త్ ఫార్మసీకి ప్రారంభోత్సవం చేశారు. ఎదులాబాద్ రోడ్డులో మల్లారెడ్డి హెల్త్‌కేర్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇక్కడ మందుల విక్రయ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురాగా స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ఫార్మసీని ప్రారంభించారు. మల్లారెడ్డి హెల్త్ కేర్ ద్వారా సమాజానికి వైద్య సేవలు అందించేందుకు ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెస్తామని ఆయన చెప్పారు. మందులు పేదప్రజలకు అందుబాటు ధరలో ఉండేవిధంగా సరఫరా చేస్తామని సమాజ హితం కోసం సిఎంఆర్ హెల్త్ కేర్ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వన్ హెల్త్ ఫార్మసీ సీఈఓ ఎన్.బాలసుబ్రమణ్యం, ఎస్‌సిఎం విభాగం జిఎం కె.కష్ణ, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, రేసు లక్ష్మారెడ్డి, నాగులపల్లి రమేశ్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, షేక్‌జహంగీర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సొసైటీ మాజజీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎంపాల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా చలిదుప్పట్ల పంపిణీ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పోరుమామిళ్ల లోని శాంతి ప్రేమ సేవా సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు 2,624 మంది విద్యార్థిలకు ఫరూఖ్ నగర్ లోని చదువుతున జెడ్.పి.హెచ్.ఎస్. హై స్కూల్ , జెడ్.పి.హెచ్.ఎస్. బలికాల పాఠశాల , జెడ్.పి.హెచ్.ఎస్. హై స్కూల్, దోస్కల్ , ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు మరియు మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణవెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం విద్యార్థిలకు ఉచితంగా చలి దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గీత గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచితంగా చలి దుప్పట్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనము అన్ని రంగాల్లో రాణించగలమని కావున పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు మా పాఠశాలకు అందజేయాలని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులు ఉపాధ్యాయులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో

## అందుబాటులో టెలిమానస్ సేవలు

..మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు

..మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి

..హెల్ప్‌లైన్ నెంబర్లు వినియోగించుకోవాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగనున్నందున వారి మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని టెలిమానస్ సేవలను అందుబాటులో ఉంచినట్లు మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యఖాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల వత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న విద్యార్థులు హెల్ప్‌లైన్‌ను ఉచితంగ 14416ను, అదే విధంగ 1-800-891-4416హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల సలహాలు పొందవచ్చని సూచించారు. విద్యార్థులలో అవగాహన పెంపొందించటానికి ప్రతి పరీక్షా కేంద్రంలో టెలిమానస్ పోస్టర్లు ప్రదర్శించబడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ప్రత్యక్ష మానసిక ఆరోగ్యసేవలకు రిఫర్ చేసే సదుపాయం కూడ కల్పించబడినట్లు ఆమె తెలిపారు. పరీక్షల అనంతరం ఫలితాల సమయంలో కూడ విద్యార్థుల్లో మానసిక వత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున టెలిమానస్ సేవలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి విద్యార్థులకు సూచించారు.



మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి మాట్లాడుతున్న దృశ్యం



కౌన్సిలర్ల అభినందన సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

## మరింత బాధ్యతగా పనిచేయండి

**మొయినాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతగా పార్టీలకతీతంగా మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని శాసనమండలి సభ్యుడు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంజనాదేవి గార్డెన్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లకు అభినందన సభ కార్య క్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యుడు ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యుడు రంజిత్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాళి యాదయ్య జిహెచ్‌ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ సోనియా దర్శన్ ను వైస్ చైర్మన్ గరుగురాజును మిగతా 26 మంది కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడడంతో వాడు సభ్యుల్లో నూతన ఉత్సాహం ఉంటుంది కాబట్టి పార్టీలకు అతీతంగా తమ తమ వార్డులను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను వమ్ము చేయకుండా వారికి ఉన్న సమస్యలను తీర్చాలన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ఉన్న మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసిందన్నారు మూడు మున్సిపాలిటీలకు ఒక్కొక్క మున్సిపాలిటీకి 100 కోట్ల చొప్పున నిధులను ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల్లో ఒక్కొక్కటిగా తీరుస్తున్నారన్నారు. 14వ వార్డ్ సభ్యుడు టిఆర్ఎస్ అభ్యర్థి కర్రోళ్ల శ్రీధర్ మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడింది కాబట్టి తమ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని తీర్చేందుకు రాజకీయాలను పక్కనపెట్టి సమస్యలున్న ప్రతి వార్డుకు అధిక నిధులు ఇవ్వాలని కోరారు.



లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ

**వికారాబాద్,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య కళ్యాణ లక్ష్మీ, షాధీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వికారాబాద్ పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మీ 78 మంది బ్ధిదారులకు 31 మంది షాదిముబారక్ లబ్దిదారులకు ఆమె చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం సమానత్వం, సేవా భావం, త్యాగానికి ప్రతీక

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంజాన్ మాసం సమానత్వం, సేవా భావం, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. గతంలో తమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యం కల్పించామని, మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేసి వారి ఆర్థిక, సామాజిక స్థితిని బలోపేతం చేశామని గుర్తు చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన అంజయ్య యాదవ్, సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత బలపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచులు బుగ్గ కృష్ణ, గీత వీరేశం, కృష్ణవేణి నరేందర్, నాయకులు రాజారామేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## కొకూర్‌లో క్యాబ్ డ్రైవర్ అదృశ్యం

పిఎస్‌లో ఫిర్యాదు చేసిన తండ్రి

**జవహర్ నగర్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:** క్యాబ్ డ్రైవర్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొకూర్లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొకూర్లో తోట సాంబమూర్తి, కుమారుడు తోట హరీష్ కుటుంబం కొకూరు పరిధిలోని భరత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. హరీష్ కుమార్ (25) క్యాబ్ డ్రైవర్ గా జీవనోపాధి పొందుతున్నాడు. ఈనెల 26వ తేదీన హరీష్ కుమార్ ఉదయం 9 గంటలకు తన కారును తీసుకొని ఇంటి నుండి బయటకి బయలుదేరి వెళ్లి మధ్యాహ్నం 12:30 గంటలకు తన తండ్రి తో ఫోన్లో మాట్లాడిన తర్వాత సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. ఈ మేరకు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### నవాంధ్గిలో హుబ్లీ ట్రైన్ హాల్టింగ్

## ఫలించిన ఎంపీ కొండా కృషి

**తాండూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం నవాంధ్గీలో హుబ్లీ ట్రైన్ హాల్టింగ్ కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన పోరాటం ఫలించింది. ఇందుకోసం చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఎంతో కృషి చేశారు. బషీరాబాద్ మండల ప్రజలకు ఇచ్చిన హామిని ఎంపీ కొండా నెరవేర్చుకున్నారు. శుక్రవారం బషీరాబాద్ మండలం నవాంధ్గీ రైల్వే స్టేషన్‌లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల సేవలు ప్రారంభ మయ్యాయి. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు జెండా ఊపి సేవలను ప్రారంభించారు. ముందుగా ట్రైన్ పైలెట్, ప్రతినిధులను ఎంపీ, ఎమ్మెల్యేతో కలిసి ఘనంగా సన్మానించారు. అనం తరం అదే ట్రైన్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు స్థానిక నేతలతో కలిసి ప్రయాణించారు. నవాంధ్గీ నుండి తాండూరు వరకు ట్రైన్‌లోనే వచ్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. రెండున్నరేళ్ల నుండి నవాంధ్గీలో హుబ్లీ ట్రైన్‌ను నిలపాలని ప్రయత్నాలు చేయడం జరిగిందని ఎంపీ గుర్తు చేశారు. ప్రధాన మంత్రి, రైల్వే మంత్రులు, జీఎం, ఏజీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నవాంధ్గీ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. నవాంధ్గీ స్టేషన్‌లో హుబ్లీ ట్రైన్ ఆపేవిధంగా చొరవచూపాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సౌకర్యంతో బషీరాబాద్ మండలం ప్రజలకు ఇబ్బందులు దూరమవు తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులతో పాటు ఇరు పార్టీల నేతలు ఉన్నారు.



ట్రైన్‌లో ప్రయాణిస్తున్న ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**ఫుట్ పాత్‌పై ఎంపి అల్పాహారం**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో శుక్రవారం పొద్దున్నే చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సాధా సీదాగా కనిపించారు. బస్ స్టాండ్ ఎదురుగా ఫుట్ పాత్ మీద ఉన్న టిఫిన్ బండీ వద్ద నిలుచుని అల్పాహారం చేశారు. బషీరాబాద్‌లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల చేయించిన ఎంపీ అక్కడకు వెళ్లే క్రమంలో హడావిడి కనిపించింది. ఎంపీతో పాటు ఆయన గన్ మెన్లు, అధికారులు, బీజేపీ నేతలు బాలేష్‌గుప్తా, విజయ్ పటేల్, సాయిరెడ్డి, విక్రమ్ తదితరులు కూడా టిఫిన్ చేశారు. సాధారణ వ్యక్తిలా ఎంపీ రోడ్డుపైనే టిఫిన్ చేయడం పట్ల సర్వత్రా ఆసక్తి నెతకొంది.

## జ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**కొడంగల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకొని ప్రజా అవసరాలను పరిష్కరించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 4వ రోజు సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో పర్టయించి ప్రజల అవసరాలు తెలుసుకొని అవి తీర్చడానికి కృషి చేయాలన్నారు. అనంతరం మాస్టర్ క్రకటేనర్‌లు వికారాబాదన ఎంపీడీఓ డాక్టర్ వినయ్‌కుమార్, బంటారం ఎంపీడీఓ రాములు, డీఎల్‌పీఓ సంధ్య, పూడూర్ ఎంపీడీఓ సుందర్, మోమిన్‌పేట్ ఎంపీడీఓ యాదగిరి, వికారాబాద్ ఎంపీఓ దయానంద్, మర్పల్లి ఏపీఓ అంజిరెడ్డిలు సర్పంచ్‌ల విధులు ,బాధ్యతలపై విపులంగా వివరించారు.





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

ఈ కార్యక్రమంలో కొడంగల్, బొంరాస్‌పేట్, దుద్యాల, దౌల్తాబాద్ మండలాల ఎంపీడీఓలు ఉషశ్రీ, వెంకన్నగౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 15వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు

- అన్ని రకాల ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించాలి

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 15 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ కేంద్రాలపై సమీక్షించారు. ఫౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా ఫౌరసరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోఆపరేటీవ్ అధికారి నాగలింగాచారి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, దాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జిలతో ధాన్యం సేకరణ ఏర్పాట్లపై కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2025-2026సంవత్సరంనకు సంబంధించి ధాన్యం సేకరణపై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సిద్దం చేయాలని సూచించినట్లు తెలిపారు. రైతులు వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పార బట్టి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకవచ్చేలా వారిని చైతన్య పర్చాలన్నారు. వరి కోత సమయంలో వరిమార్పిడి యంత్రాల వారితో మాట్లాడి ఒక క్రమపద్ధతిలో దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. రైతు ధాన్యం అమ్మిన 48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలో రూపాయలు జమ చేయటం జరుగుతుందని అదనపు కలెక్టర్ వివరంచారు. సంబంధిత అధికారుల సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న తదితరుల దృశ్యం